నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
TMEDIA
11వ వార్షికోత్సవం
2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!
Digital, tmedia.net.in
# టీ-మీడియా
tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
గురువారం 02/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం



**⏭ రాష్ట్రంలో కొండా సురేఖ, చిన్నారెడ్డి అంశంపై చర్చ..**

**టి మీడియా , సెప్టెంబర్ 1 , ఢిల్లీ బ్యూరో :**
ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం ముగిసింది. కేసీ వేణుగోపాల్‌తో గంటకుపైగా రేవంత్‌రెడ్డి సమావేశం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై చర్చించినట్లు సమాచారం. అలాగే రాష్ట్రంలో ఇటీవల జరిగిన పరిణామాలపై ఇరువురి మధ్య కీలక చర్చ జరుగినట్లు తెలుస్తోంది. తాజా రాజకీయ పరిణామాలపై కేసీ వేణుగోపాల్‌తో సీఎం చర్చించినట్లు సమాచారం. కొండా సురేఖ, చిన్నారెడ్డి అంశంపై, మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చిస్తున్నట్లు సమాచారం.మరోవైపు మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ అధిష్ఠానం దిల్లీకి పిలిచడంతో ఆమె హుటాహుటిన కొండా సురేఖ దిల్లీ వెళ్లారు. తెలంగాణ కాంగ్రెస్ అగ్రనేతలు సైతం దిల్లీకి చేరుకున్నారు. దిల్లీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెళ్లనున్నారు.

# నీట్ నిరసనకారులకు ఊరట





**⏭ ఎఫ్ఐఆర్ లు రద్దు చేసిన సుప్రీంకోర్టు**

**⏭ 5 ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటన**

**టి మీడియా , సెప్టెంబర్ 1 , ఢిల్లీ బ్యూరో :**
నీట్ ఆందోళనకారులపై నమోదు చేసిన ఎఫ్?ఐఆర్?లను రద్దు చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని కేంద్రం మంగళవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. జులై 20 నుంచి 25 మధ్య దేశవ్యాప్తంగా నమోదైన ఎఫ్?ఐఆర్?లను రద్దు చేయడానికి ఉన్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించింది. అంతేకాదు బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు మూడు నెలల్లోగా పరిహారం చెల్లిస్తామని హామి ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సెప్టెంబర్? 5న చేపట్టదలచిన ఆందోళనను విరమించుకుంటున్నట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్?, న్యాయమూర్తులు జస్టిస్? జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ముందు సీజేపీ కో-కన్వీనర్? సౌరవ్ దాస్? హాజరయ్యారు. కేంద్రం ప్రభుత్వం ఎఫ్?ఐఆర్?లను రద్దు చేయడానికి అంగీకరించిన నేపథ్యంలో తాము సెప్టెంబర్? 5న తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కేసు విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్? తుషార్? మెహతా తన వాదనలు వినిపించారు. దేశవ్యాప్తంగా జులై 20- 25 మధ్య నీట్? నిరసనకారులపై నమోదు అయిన అన్ని ఎఫ్?ఐఆర్?లను మూసివేయడానికి సుప్రీంకోర్టుకు ఉన్న అధికారాలను ఉపయోగించాలని కోరారు. నీట్ నిరసనకారులకు, సీజేపీ నాయకులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అలాగే నీట్ పరీక్ష రద్దు తర్వాత బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం అందించడానికి కేంద్రం సిద్ధంగా ఉందని ధర్మాసనానికి తెలిపారు. అయితే ఇందుకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసేందుకు 3 నెలల సమయం కావాలని మెహతా సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరారు.మరోవైపు నీట్? పేపర్? లీక్?పై నిరసన తెలిపిన విద్యార్థులపై నమోదైన ఎఫ్?ఐఆర్?లను రద్దు చేయాలని కోరుతూ బిహార్?, బంగాల్?, మహారాష్ట్ర, అసోం రాష్ట్రాలు కూడా సుప్రీంను ఆశ్రయించాయి. ఆందోళనలను విరమించుకుంటే, కేసులను ఉపసంహరించుకుంటామని జులై 25న సీజేపీకి కేంద్రం ఇచ్చిన హామీనే ఈ రాష్ట్రాలు కూడా ప్రస్తావించాయి.కేసులు కొట్టేసిన సుప్రీంకోర్టు
కేంద్రం విజ్ఞప్తి మేరకు నీట్ పరీక్ష నిరసనకారుల విషయంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేసిన విద్యార్థులపై దేశవ్యాప్తంగా నమోదైన ఎఫ్?ఐఆర్?లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆర్టికల్ 142 ప్రకారం తమకు సంక్రమించిన అధికారాలను ఉపయోగిస్తూ సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే తీవ్రమైన నేరచరిత్ర ఉన్న వారిపై మాత్రం కేసుల నమోదుకు సుప్రీంకోర్టు కేంద్రం, దిల్లీ పోలీసులకు అనుమతి ఇచ్చింది. మొత్తం 2,873 మందిపై కొత్తగా ఎఫ్?ఐఆర్?ల నమోదుకు అనుమతి మంజూరు చేసింది. అంతేకాదు మూడు నెలల్లోగా బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించాలని కేంద్రానికి స్పష్టంచేసింది. (మిగతా 2లో)

# కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై ఊరట




**⏭ స్టేను ఎత్తివేసిన సీజే ధర్మాసనం**

**టి మీడియా , సెప్టెంబర్ 1 , హైదరాబాద్ బ్యూరో :**
కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు చేసింది. పథకాలపై స్టే విధించడాన్ని సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ పథకాల నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం 2014 సంవత్సరం నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్‌గోపాల్ వ్యక్తిగత హోదాలో దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదు. దీంతో ఈ పథకాల అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.
ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని వాదనలు అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ 2014 సంవత్సరం నుంచి అమలు అవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్ దాఖలైందని గుర్తు చేశారు. ఈ పథకాల అమలు పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడం లేదని అన్నారు. అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాకుండా పథకం లబ్ధిదారు కూడా కాదని తెలిపారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని పేర్కొన్నారు.
షాదీ ముబారక్ లాంటి పథకాన్ని సుప్రీంకోర్టు అనుమతించిందని, (మిగతా 2లో)

# నేపాల్ వరదలు



**⏭ 1,003కు పెరిగిన మృతుల సంఖ్య**

**⏭ 4వేల మంది గల్లంతు!**

**టి మీడియా , సెప్టెంబర్ 1 , ఢిల్లీ బ్యూరో :**
నేపాల్ ఆకస్మిక వరదల్లో మరణించిన వారి సంఖ్య మంగళవారం నాటికి 1000 దాటగా, మరో 4000 మంది గల్లంతయ్యారు. ఇప్పటికీ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని అధికారులు తెలిపారు. "నేపాల్?లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా మరణించినవారి సంఖ్య మంగళవారం నాటికి 1,003కు చేరింది. కాగా, దేశంలోని ఎనిమిది జిల్లాల్లో భద్రతా దళాలు మరిన్ని మృతదేహాలను వెలికితీశాయి. సుమారు 4000 మంది గల్లంతు అయ్యారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 12వేల మందిని రక్షించాం" అని నేపాల్ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్?డీఆర్ఆర్?ఎంఏ) మంగళవారం తెలిపింది.
నేపాల్?-టిబెట్ సరిహద్దు సమీపంలో మంచు, రాళ్లు విరిగిపడడం లేదా హిమపాతం వల్ల ఆకస్మిక వరదలు సంభవించినట్లు భావిస్తున్నారు. ఆగస్టు 26న సంభవించిన ఈ ఆకస్మిక వరదలు ఉత్తర, మధ్య నేపాల్?లోని గ్రామాలను, పట్టణాలను అతలాకుతలం చేశాయి. హిమాలయ సరిహద్దు ప్రాంతం నుంచి దక్షిణ దిశగా ప్రవహించే భోటెకోశి నది వరద నీటిని దిగువకు తీసుకెళ్లింది. దీని ఈ భారీ వరద ధాటికి ఆ మార్గంలోని ఇళ్లు, వాహనాలు, రోడ్లు, వంతెనలు అన్నీ కొట్టుకుపోయాయి. జలవిద్యుత్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. ఎన్?డీఆర్?ఆర్?ఎంఏ తెలిపిన వివరాల ప్రకారం, నేపాల్?లోని చిత్వాన్ జిల్లాలో అత్యధికంగా 321 మృతదేహాలు లభించాయి. ఆ తర్వాత నవల్?పరాసి ఈస్ట్ జిల్లాలో 216, నవల్?పరాసి వెస్ట్?- 170, నువాకోట్? -95, గోర్ఖా -65, ధాడింగ్-? 57, రసువా- 41 , తనాహున్? జిల్లా 38 చొప్పున మృతదేహాలు దొరికాయి.
ఒకే ఇంట్లో 24 మృతదేహాలు
వరద ప్రభావిత నువాకోట్? జిల్లాలోని బెత్రావతిలో ఒక ఇంట్లో ఇప్పటి వరకు 24 మృతదేహాలను సహాయక సిబ్బంది సోమవారం వెలికితీశారు. ఈ విషయాన్ని ఆ జిల్లా ఎస్పీ బిపిన్ రెగ్మీ వెల్లడించారు. ఆ ఇంట్లో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, అది పూర్తయ్యాక మృతుల వివరాలు తెలుస్తాయని అన్నారు.
డీఎన్?ఏ టెస్టింగ్ కోసం బారులు తీరుతున్న జనం
వరదల్లో చిక్కుకుని మరణించిన వారి మృతదేహాలను లేదా శరీర భాగాలను గుర్తించేందుకు, డీఎన్?ఏ ప్రొఫైలింగ్? చేయించుకోవాలని నేపాల్? పోలీసులు సోమవారం (మిగతా 2లో)

# మద్రాస్ రెజిమెంట్‌లో చోరీ

**⏭ 12 ఆయుధాలను ఎత్తుకెళ్లిన దుండగులు**

**టి మీడియా , సెప్టెంబర్ 1 , హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ కంటోన్మెంట్‌లోని అత్యంత కట్టుదిట్టమైన ఆర్మీ స్థావరంలో ఆయుధాల చోరీ కలకలం రేపుతోంది. బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాలు భద్రపరిచే గది తాళం పగులగొట్టి 12 ఆయుధాలను దుండగులు ఎత్తుకెళ్లిన ఘటన అందరినీ షాక్?కు గురి చేసింది. 4 ఏకే-47లు, 6 పిస్టళ్లు, ఒక ఇన్సాస్ రైఫిల్‌తో పాటు మందుగుండు సామగ్రి చోరీకి గురైనట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసిన మల్కాజిగిరి కమిషనరేట్ పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేశారు.
హైదరాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో డిఫెన్స్?కు చెందిన 12 రకాల ఆయుధాలు చోరీకి గురైనట్లు ఆర్మీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంటోన్మెంట్‌లో ఆర్మీ శిక్షణ సంస్థతో పాటు వివిధ రెజిమెంట్లు



కొనసాగుతున్నాయి. వాటిలో మద్రాస్ రెజిమెంట్ కూడా ఒకటి. ఈ రెజిమెంట్‌లో ఆర్మీ సిబ్బంది ఆయుధాలను భద్రపరిచే ప్రత్యేక డిపార్ట్?మెంట్ ఉంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే దానిలోకి అనుమతి ఉన్న వ్యక్తులు మినహా ఇతరులు ఎవరూ ప్రవేశించేందుకు అవకాశం ఉండదు.
రెజిమెంట్ చుట్టూ 4 గేట్లతో కట్టుదిట్టమైన జవాన్ల భద్రత ఉంటుంది. ఆర్మీ అధికారులు, జవాన్లు, అనుమతి (మిగతా 2లో)

# ఏపీ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం..

**⏭ ప్రభుత్వం నుంచి బిగ్ అనౌన్స్‌మెంట్**

**టి మీడియా , సెప్టెంబర్ 1 , అమరావతి బ్యూరో:**
ఏపీలోని మహిళలకు సీఎం చంద్రబాబు అదిరిపోయే శుభవార్త అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లెవెలుగు బస్సుల్లో మాత్రమే ఉచిత జర్నీ మహిళలకు అమలు చేస్తున్నారు. నాన్ స్టాప్, సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులు, తిరుమలకు వెళ్లే బస్సుల్లో అమలు చేయడం లేదు. ఐదు కేటగిరీల బస్సుల్లో మాత్రమే ఈ పథకం వర్తింపచేస్తుండటంతో (మిగతా 2లో)



# మద్రాస్ రెజిమెంట్‌లో చోరీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న వ్యక్తులు తప్ప లోపలికి ఎవర్నీ పంపడానికి అవకాశం లేదు. అయితే ఆదివారం రాత్రి ఆయుధాలు భద్రపరిచే గదిలో చోరీ జరిగినట్లు ఆర్మీ అధికారులు గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు తుపాకులు భద్రపరిచే గది తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి 4 ఏకే–47 తుపాకులు, ఆరు పిస్టళ్లు, ఒక ఇన్సాస్ రైఫిల్‌తో పాటు మందుగుండు సామగ్రిని తీసుకెళ్లినట్లు తెలిపారు. వాటి విలువ మొత్తం రూ.15 లక్షల వరకు ఉంటుందని చెబుతున్నారు.

సిబ్బందిలోనే దుండగులు!

మరోవైపు ఆయుధాల చోరీకి గురైన మద్రాస్ రెజిమెంట్ చుట్టూ అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉన్న నేపథ్యంలో బయట వ్యక్తులు ఎలా లోపలికి వచ్చారని ఆర్మీ అధికారులు ప్రశ్నలు వేసుకుంటున్నారు. సిబ్బందిలోనే ఎవరైనా ఈ చోరీకి పాల్పడి ఉండొచ్చన్న కోణంలోనూ వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో రెజిమెంట్‌లోని సిబ్బందిని అంతర్గతంగా విచారణ చేస్తూ ఆయుధాల భద్రత, తాళాల నిర్వహణ, ఆ సమయంలో డ్యూటీలో ఉన్న సిబ్బంది వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే గదిలో ఉన్న 12 ఆయుధాలను ఒక్క వ్యక్తి తీసుకెళ్లడం సాధ్యం కానే కాదు. ఈ దొంగతనంలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పాల్గొని ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అత్యంత భద్రత ఉండే ప్రాంతంలోని ఆయుధాలు భద్రపరిచే గది వరకు చేరుకున్న వ్యక్తులకు రెజిమెంట్‌లోని భద్రతా వ్యవస్థపై పూర్తి అవగాహన ఉండే అవకాశం ఉందన్న కోణంలోనూ కేసును పరిశీలిస్తున్నారు.

సున్నిత అంశం – పోలీసుల గోప్యం

మద్రాస్ రెజిమెంట్ బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండటంతో ఆర్మీ అధికారులు సోమవారం ఉదయం అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రక్షణ వ్యవహారాలకు సంబంధించిన అత్యంత సున్నితమైన అంశం కావడంతో ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు అత్యంత గోప్యంగా ఉంచుతున్నారు. ఘటన అనంతరం మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోలీసు ఉన్నతాధికారులు మద్రాస్ రెజిమెంట్‌లోని ఘటనా స్థలిని పూర్తిగా పరిశీలించారు. సమీపంలోని సీసీ ఫుటేజీని తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, చోరీ జరిగిన సమయం, రెజిమెంట్‌లోకి వచ్చి, బయటకు వెళ్లిన వారి వివరాలపై ఆరా తీస్తున్నారు.

# ఏసీ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం..

(మొదటి పేజీ తరువాయి)

రద్దీ ఎక్కువగా ఉంటుంది. బస్సుల్లో సీట్లు దొరక్క మహిళలు వాగ్వాదానికి దిగుతున్న సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో రద్దీని తగ్గించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.

ఏసీ బస్సుల్లో కూడా మహిళలకు ఫ్రీ..

ఏసీ బస్సుల్లో కూడా త్వరలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. త్వరలో రాష్ట్రంలో భారీ సంఖ్యలో ఏసీ బస్సులను ప్రవేశపెట్టనున్నామని, వీటిల్లో మహిళలకు ఫ్రీ జర్నీ అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. ఈ ప్రకటన చేశారు. ఏసీ బస్సుల్లో కూడా మహిళలకు స్త్రీశక్తి పథకం వర్తింపచేయాలని ప్రభుత్వం గత కొద్ది నెలలుగా కసరత్తు చేస్తోంది. గతంలో దీనికి సంబంధించి వార్తలు కూడా వినిపించాయి. ఇప్పుడు చంద్రబాబు అధికారికంగా ప్రకటించడంతో త్వరలోనే అమలయ్యే అవకాశం కనిపిస్తోంది. దీని వల్ల మిగతా బస్సులపై ఒత్తిడి తగ్గుతుందని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

త్వరలోనే అమలుకు రెడీ..

ఏసీ బస్సుల్లో కూడా అమలు చేస్తే స్త్రీశక్తి పథకాన్ని మరింత విస్తరించినట్లు అవుతుంది. దీని వల్ల మహిళలకు మరింత ప్రయోజనం కలగనుంది. వేసవికాలంలో హాయిగా ఏసీ బస్సుల్లో సౌకర్యవంతమైన ప్రయాణం చేయవచ్చు.

ఇప్పటికే దివ్యాంగులకు ఏపీ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత జర్నీ అవకాశం తీసుకొచ్చింది. దివ్యాంగశక్తి అనే పథకం ద్వారా దీనిని అమలు చేస్తోంది. 40 శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్న వ్యక్తికి ఇది వర్తిస్తుంది. దివ్యాంగులకు పాటు తోడుగా వచ్చే వ్యక్తికి టికెట్ ధరలో 50 శాతం రాయితీ అందిస్తోంది. దివ్యాంగ శక్తి స్కీమ్ కూడా పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు,సిటీ ఆర్డినరీ,మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మాత్రమే అమలవుతోంది. అయితే దివ్యాంగులకు కూడా ఏసీ బస్సుల్లో ఉచిత జర్నీ వర్తింపచేస్తారా లేదా అనే దానిపై ఎలాంటి స్పష్టత లేదు. ప్రస్తుతం వీరికి ఇతర బస్సుల్లో 50 శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నారు.

# కమ్యూనిటీ హాల్‌లో నత్తలు

- **శుభకార్యాల నిర్వహణలో తప్పని ఇబ్బందులు**
- **అధికారుల నిర్లక్ష్యంపై కార్మికుల ఆగ్రహం**

**టి మీడియా, సెప్టెంబర్ 1,రుద్రంపూర్ :**

కార్మిక కుటుంబాల్లో జరిగే శుభకార్యాలకు ఆనందాల వేదికగా ఉండాల్సిన కమ్యూనిటీ హాల్ ప్రస్తుతం నత్తల సమస్యతో నిర్వాహకులకు తలనొప్పిగా మారింది. శుభకార్యానికి వచ్చే అతిథుల కంటే కమ్యూనిటీ హాల్లో కనిపించే నత్తల సంఖ్యే ఎక్కువగా ఉంటోందంటూ శుభకార్యం నిర్వహించుకునే నిర్వాహకులు, కార్మిక కుటుంబాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని గౌతంపూర్ ప్రాంతంలో కార్మికుల ఇళ్లలో జరిగే వివాహాలు, నిశ్చితార్థాలు, ఇతర కుటుంబ శుభకార్యాల నిర్వహణ కోసం సింగరేణి యాజమాన్యం కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేసింది. అయితే, ప్రస్తుతం ఈ కమ్యూనిటీ హాల్‌లో నెలకొన్న పరిస్థితులు శుభకార్యాల నిర్వాహకులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కమ్యూనిటీ హాల్ పరిసర ప్రాంతంలో అధికంగా చెమ్మ ఉండటమే నత్తలు పెరగడానికి ప్రధాన కారణమని స్థానికులు, నిర్వాహకులు చెబుతున్నారు. హాల్ చుట్టుపక్కల



ప్రాంతంలో నీరు నిల్వ ఉండటం, తేమ ఎక్కువగా ఉండటం వల్ల నత్తలు విపరీతంగా పెరిగి హాల్‌లోకి చేరుతున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత తీవ్రంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోడలు, నేల, మూలలు, డ్రైనేజీ ప్రాంతాలు ఇలా ఎక్కడ చూసినా నత్తలు కనిపిస్తుండటంతో కమ్యూనిటీ హాల్‌కు వచ్చే వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే కమ్యూనిటీ హాల్ పరిసర ప్రాంతంలో పేరుకుపోతున్న చెమ్మను తొలగించి, నీరు నిల్వ ఉండకుండా తగిన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తే నత్తల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని సూచిస్తున్నారు. హాల్ చుట్టుపక్కల ఉన్న తేమను తగ్గించి, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా నత్తల పెరుగుదలను అరికట్టవచ్చని అంటున్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మట్టి మాఫియా అరికట్టి ప్రాణాలు కాపాడండి

- **తాహాశీల్దారు కార్యాలయం నందు వినతి**

**టి మీడియా, సెప్టెంబర్ 1, మధిర :**

హద్దు అదుపు లేని ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఫారెస్ట్ భూములలో గుట్టలను పిండి చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతూ విచ్చలవిడిగా అక్రమ గ్రావెల్ తోలకాలను అరికట్టాలని పశువులు జీవాలు మూగ ప్రాణులతోపాటు మనుషుల ప్రాణాలను కూడా హరించి వేస్తున్న మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని తాహాశీల్దారు కార్యాలయశీ నందు వినతి పత్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావులి నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు.భట్టి ఇలాకాలో సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకుండా గాలికి వదిలి వేయటంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మట్టి మాఫియా చెడ్డపేరు తెస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం, అధికార పార్టీ అండదండలు ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తూ సదరు అక్రమార్కులు ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టించుకోకుండా ఉండటం వెనుక



కారణమేంటని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గతంలో అక్రమ తవ్వకాల గురించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిరసనలు పాదయాత్రలు నిర్వహించి పలుమార్లు స్థానిక తహసిల్దార్,జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎటువంటి చర్యలు చేపట్టకుండా వారికి సహకరిస్తున్నారన్నారు.సంబంధిత శాఖల అధికారులతో తనిఖీ చేయించి చర్యలు చేపట్టలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి భవిష్యత్తు పోరాటాలకు కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో వృత్తి సంఘం జిల్లా నాయకులు గౌరాజు రాములు,దూదిగం బసవయ్య, షేక్ లాల్ సాహెబ్, కరీం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నీట్ నిరసనకారులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరుపక్షాలు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే, అన్ని సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించుకోవచ్చని వ్యాఖ్యానించింది. నిష్పక్షపాతంగా చర్చించలేనంత సంక్లిష్టమైన అంశం ఈ ప్రపంచంలో ఏదీ లేదని పేర్కొంది. దీనితో ఇరుపక్షాలు శత్రువుల్లా కాకుండా చాలా నిర్మాణాత్మకంగా వ్యవహరించాయని తుషార్ మెహతా అత్యున్నత ధర్మాసనానికి తెలిపారు.

# కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై ఊరట

(మొదటి పేజీ తరువాయి)

అలాంటిదే కల్యాణలక్ష్మి పథకమని ఎ.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ పిటిషన్ సింగిల్ జడ్జి వద్ద విచారణార్హం కాదని, ప్రభుత్వ విధాన నిర్ణయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించే పరిధి ఈ డివిజన్ బెంచ్‌కు ఉందని తెలిపారు. పథకం అమలుపై ఉన్న మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరారు. అడ్వొకేట్ జనరల్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం స్టేను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

గత నెల 12న స్టే

తెలంగాణలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలును నిలిపివేస్తూ గత నెల 12న హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకాల అమలు కోసం 2014 నుంచి జారీ చేసిన ఎనిమిది ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) అమలుపై కోర్టు స్టే విధించింది. అలాగే వీటి కింద ఎంపికైన లబ్ధిదారులకు ఎటువంటి చెల్లింపులు చేయకూడదని ఆదేశించింది. ఈ పథకాలకు సంబంధించిన జీవోలను సవాలు చేస్తూ న్యాయవాది విజయ్?గోపాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ ఎన్?వీ శ్రవణ్?కుమార్ ఈ అంశంపై విచారణ చేపట్టారు. వాదనల సందర్భంగా ఈ పథకాల అమలు కోసం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులకు రాజ్యాంగపరమైన చెల్లుబాటు లేదని పిటిషనర్ వాదించారు.

# నేపాల్ వరదలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలను కోరారు. విదేశాల్లో నివసిస్తున్నవారు ప్రామాణిక ల్యాబ్?ల్లో డీఎన్?ఏ ప్రొఫైలింగ్ చేయించుకొని, దాని సాఫ్ట్ కాపీని మెయిల్? ద్వారా పంపాలని స్పష్టం చేశారు. దీనితో డీఎన్?ఏ సేకరణ కేంద్రాలకు మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో చేరుకొంటున్నారు.

త్రిశూలి 3ఏ ప్లాంట్?– రెస్క్యూ ఆపరేషన్?

త్రిశూలి 3ఏ జలవిద్యుత్ ప్లాంట్? క్రౌన్? హెడ్?ను సహాయక బృందాలు గుర్తించాయని ఆ దేశ హోంమంత్రిత్వశాఖ మంగళవారం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ వద్ద నేపాల్ సైన్యం, సాయుధ పోలీసుల దళం, విద్యుత్ సిబ్బందితో కూడిన 90 మంది సభ్యుల బృందం గాలింపు చర్యలు చేపడుతోందని ప్రకటించింది. "జలవిద్యుత్ ప్లాంట్? క్రౌన్? హెడ్? ఉన్న ప్రదేశాన్ని గుర్తించారు. డ్రిల్లింగ్ చేసి 10 మీటర్ల లోతు బురద పొరను తొలగించి, ఒక ఇన్?లెట్? ఏర్పాటు చేశారు. మరో ఇన్?లెట్? ఏర్పాటు చేసేందుకు పనులు జరుగుతున్నాయి. గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి" అని నేపాల్ హోంమంత్రిత్వశాఖ పేర్కొంది.

మళ్లీ వరద హెచ్చరికలు

మరోవైపు నేపాల్?లోని అనేక జిల్లాల్లో నీటి మట్టాలు పెరుగుతున్నాయి. దీనితో నేపాల్? తాజాగా మరోసారి వరద హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే త్రిశూలిని, రసువాను కలిపే రహదారి కొట్టుకుపోయింది. త్రిశూలి వైపు నీరు చాలా వేగంగా ప్రవహిస్తుండడంతో, రోడ్లు, మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీనితో ఆ మార్గం అత్యంత ప్రమాదకరంగా మారిందని అధికారులు చెబుతున్నారు.

# ఖర్గేను అవమానించడం హేయమైన చర్య



- **మంత్రి పొంగులేటి క్యాంపు ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి**

**టి మీడియా, సెప్టెంబర్ 1, ఖమ్మం రూరల్:**

లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ..ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్ నుంచి మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..:లి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా ఉత్తరాఖండ్ లోని హల్ద్వానీలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న సభా వేదిక ప్రాంతాన్ని "శుద్ధి" చేస్తున్నామనే నెపంతో, దళితుడైన ఆయనను తీవ్రంగా అవమానించిన బీజేపీ నేతలపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని, దళితులను అవమానించడం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో..లి ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోట వీరభద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, డివిజన్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నోటీసులు అందజేసిన తహసీల్దార్

**టీ మీడియా, సెప్టెంబర్ 01, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని బూత్ నంబర్ 59లో సర్–2 ప్రక్రియలో భాగంగా ఓటర్లకు నోటీసులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి తహసీల్దార్ సతీష్ కుమార్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పల్లె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2002 ఓటర్ల జాబితాలో తల్లిదండ్రుల పేర్లు, వయస్సు, ఇంటిపేరు తదితర వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నోటీసులు అందజేస్తున్నట్లు తెలిపారు. నోటీసులో సూచించిన ఆధార పత్రాలను నిర్ణీత గడువులోగా బిఎల్ఓలకు అందజేయాలని తహసీల్దార్ సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పల్లె శ్రీదేవి, బత్తుల శ్రీనివాస్, మహిళా నాయకులు, ఓటర్లు పాల్గొన్నారు.



# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు



**టి మీడియా, సెప్టెంబర్ 1, రామాయంపేట :** మండల కేంద్రంలోని పిఎసిఎస్ వద్ద మంగళవారం యూరియా లభించక రైతులు తీవ్ర ఆవేదన చెందారు. నిమిషాల్లో 2000 బస్తాల యూరియా క్లోజ్ కావడం పై ఆవేశం తో రామాయంపేట -- మెదక్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. పంటలకు ఎరువులు అందక దిక్కుతోచని స్థితిలో కన్నీటిపర్యంతమయ్యారు. అధికారులు సమాచారం ఇచ్చేలోపే ఆన్లైన్ బుకింగ్ పూర్తవుతోందని మండిపడ్డారు. యూరియా నిల్వలు తమకు దక్కకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.మండలంలోని ఇతర గ్రామాలతో పోలిస్తే తమపై తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారని ఆగ్రహించారు. అధికారుల తీరు వల్ల వ్యవసాయం చేయడం భారంగా మారిందని వాపోయారు. ఎంతోకాలంగా నిరీక్షిస్తున్నా తమకు ఒక్క బస్తా కూడా అందడం లేదని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం ఇలాగే ఉంటే తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన చెందారు. వెంటనే అధికారులు స్పందించి యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే వ్యవసాయం వదులుకుని పురుగుల మందు తాగడానికైనా సిద్ధమని హెచ్చరించారు. గంటపాటు రాస్తారోకో చేయడంతో రహదారిపై వాహనాలు భారీగా నిలిచి, ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి, రైతులకు సముదాయించడం తో ఆందోళన విరమించారు

# సీపీఎస్ రద్దు చేయాలి.. ఓపీఎస్ అమలు చేయాలి



- సింగరేణి మండలంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల నిరసన

**టీ మీడియా,సెప్టెంబర్01,సింగరేణి(కారేపల్లి):** సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి మండలంలోని ఉద్యోగులు,ఉపాధ్యాయులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు.సీపీఎస్ విధానంతో ఉద్యోగ విరమణ అనంతరం తమ భవిష్యత్‌కు తగిన భద్రత ఉండదని,ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.అదేవిధంగా గాంధీపురం గిరిజన సంక్షేమ గురుకులంలో ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు.ఉద్యోగులు,ఉపాధ్యాయుల దీర్ఘకాలిక భవిష్యత్ భద్రతకు ఓపీఎస్ అవసరమని పేర్కొన్నారు.ప్రభుత్వం తమ డిమాండ్‌పై సానుకూలంగా స్పందించి సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ జి.హరికృష్ణ, ఉపాధ్యాయులు తన్నీరు నాగేశ్వరరావు,కుంజా రామారావు, జయరాజు, పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు బి. నెహ్రూ, తిలక్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై కక్షసాధింపు చర్య



**టీ మీడియా,సెప్టెంబర్01 ముదిగొండ :** ముదిగొండ: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై నరేంద్ర మోదీ ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులను నిరసిస్తూ మంగళవారం ముదిగొండ మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపూడి బుచ్చి రామయ్య, జిల్లా నాయకులు మల్లెల అజయ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీని చూసి ఓర్వలేకనే ప్రధాని మోదీ కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతూ రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై ఈడీ, సీబీఐలతో అక్రమ కేసులు బనాయించి భయపెట్టాలని చూడటం బీజేపీ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని, ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రాహుల్ గాంధీపై పెట్టిన తప్పుడు కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండ

- మంత్రి సీతక్క



**టి మీడియా , సెప్టెంబర్ 1 , ములకలపల్లి:** హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తూ హత్యకు గురైన ఊకె శిరీష కుటుంబాన్ని మంత్రి సీతక్క, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నష్టపరిహారంగా రూ.5 లక్షలు, ఇందిరమ్మ ఇల్లు, కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించడంతో పాటు ఐటీడీఏ ద్వారా సహాయం, జీవనోపాధికి ప్రభుత్వ భూమి కేటాయించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. శిరీష హత్యపై సమగ్ర దర్యాప్తు జరిపి నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రెసిడెన్షియల్ స్కూల్లో తనిఖీ లు

- స్టోర్ రూమ్ లో నిల్వ ఉన్న కుళ్ళిన వంట సామాగ్రీ
- సిబ్బందిని హెచ్చరించిన జిల్లా కలెక్టర్



**టి మీడియా, సెప్టెంబర్ 1, కొత్తగూడెం:** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామవరం ప్రాంతం గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ – పాల్వంచ, ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు.ఈ పాఠశాల 15 ఎకరాల విస్తీర్ణంలో 2017 ఏడాదిలో నిర్మించగా గతంలో పాల్వంచ ప్రాంతంలో ఉండగా,ప్రస్తుతం కొత్తగూడెం ప్రాంతానికి తరలించిన ఈ ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 480 మంది విద్యార్థులకు విద్యా తరగతులు, వసతి సౌకర్యాలు అందుతుండగా, ఆ భవన సముదాయాలను, పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.

పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలు జిల్లా కలెక్టర్ పాఠశాల ఇన్చార్జి మున్సిపల్ ప్రశంజీత్ భూసాల్ ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో టీచింగ్ విభాగంలో 23 రెగ్యులర్ సిబ్బంది, 12 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, నాన్ – టీచింగ్ విభాగంలో ఐదుగురు ఔట్సోర్సింగ్ సిబ్బంది ఉన్నారని తెలిపారు.240 మంది బాలికలకు,240 మంది బాలురకు ప్రత్యేక వార్డెన్స్ వేర్వేరుగా ఉన్నారని, పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. విజయ గత నెల ఆగస్టు 17వ తేదీ నుంచి సెలవుల్లో ఉన్నట్లు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ పాఠశాల ఆవరణలో ఉన్న డైనింగ్ హాలులో వంట వండుతున్న కుకింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన వంటకాలను అన్నం, పప్పు, సాంబార్,రసం, పెరుగు, కోడిగుడ్లను, రాత్రి భోజనం కోసం వంట చేసేందుకు సిద్ధం చేసుకున్న కాయగూరలను పరిశీలించి కుకింగ్ చేసే వంట మనిషితో, హెల్పర్లతో మాట్లాడారు. ఎన్ని సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తున్నారని, నాణ్యతతో కూడిన పౌష్టికాహారం విద్యార్థులకు సిద్ధం చేసి అందజేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అప్పుడే విద్యార్థులతో పాటు పాఠశాల ఆవరణ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అదేవిధంగా డైనింగ్ హాల్ లో ఉన్న స్టోర్ రూమ్, ఆర్.ఓ.ఆర్ ప్లాంట్ ప్రాంతాలను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో ఉన్న కాయగూరలు, ఉల్లిగడ్డ, నిల్వ ఉన్న పప్పు దినుసులు, బియ్యం,సబ్బులు, సరపు, షాంపులు, తదితర సామాగ్రిని ఎప్పుడు కొనుగోలుచేశారని, ఎంతకాలం నుంచి నిల్వ ఉంచుతారని క్యాటరింగ్ అసిస్టెంట్ మంగీలాల్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో నిల్వ ఉన్న బెల్లం కుళ్ళి ఉండడాన్ని పరిశీలించి క్యాటరింగ్ అసిస్టెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేసి సక్రమంగా పనిచేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య, రెవెన్యూ సిబ్బంది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో మంత్రి తుమ్మల భేటీ

- కొత్తగూడెం విమానాశ్రయ కలకు రెక్కలు
- 7న పరిశీలనకు కేంద్ర సాంకేతిక బృందం



**టి మీడియా, సెప్టెంబర్ 1, న్యూఢిల్లీ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారం దిశగా మరో కీలక ముందడుగు పడింది. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా సెప్టెంబరు 7న కేంద్ర సాంకేతిక బృందం తెలంగాణలో పర్యటించనుంది. నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రన్‌వే నిర్మాణానికి అనుకూలత, భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, భూసేకరణ తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయనుంది.

ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుపై చర్చించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను, విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాకు కలిగే రవాణా, పారిశ్రామిక, పర్యాటక ప్రయోజనాలను కేంద్ర మంత్రికి వివరించారు.

**గత అడ్డంకులు.. కొత్త ఆశలు**

గతంలో గుర్తించిన రెండు ప్రాంతాలు సాంకేతిక కారణాలతో అనుకూలంగా లేవని తేలడంతో, రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొత్తగా నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఈ ప్రాంతాల్లో భూసేకరణ సౌలభ్యం, రన్‌వే నిర్మాణానికి అనువైన భూభాగం, వాతావరణ పరిస్థితులు వంటి కీలక అంశాలను నిపుణుల బృందం నిశితంగా అధ్యయనం చేయనుంది.

ఢిల్లీ వేదికగా కీలక భేటీ.

ఈ పరిణామాలపై మంగళవారం న్యూఢిల్లీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి సవివరంగా తీసుకెళ్లారు. జిల్లా అభివృద్ధిలో విమానాశ్రయం పోషించే పాత్రను, స్థానికుల రవాణా అవసరాలను మంత్రి తుమ్మల వివరించగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన వెంటనే విమానాశ్రయం ఏర్పాటుకు తదుపరి చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

**మైత్రి పునాదిగా విజ్ఞప్తి**

ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో తనకున్న చిరకాల మైత్రిని కూడా మంత్రి తుమ్మల గుర్తుచేశారు. రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత నేత ఎర్రన్నాయుడుతో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావించారు. పుణ్యక్షేత్రం భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని, అలాగే జిల్లా ప్రజలకు విమానాశ్రయం వల్ల కలిగే ప్రయోజనాలను కేంద్ర మంత్రికి సవివరంగా వివరించారు. "భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

**మరో రెండు ప్రతిపాదనలపైనా కదలిక..**

రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయ ప్రతిపాదనలపైనా కేంద్రంతో చర్చలు కొనసాగుతున్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల అంశంపై సెప్టెంబరు 2న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. దీన్నిబట్టి రాష్ట్రవ్యాప్తంగా విమానయాన మౌలిక సదుపాయాల విస్తరణపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

కేంద్ర సాంకేతిక బృందం నివేదిక సానుకూలంగా వస్తే.. భద్రాద్రి కొత్తగూడెం గగనతలంలో విమానం రెక్కలు విప్పే రోజు ఎంతో దూరంలో లేదన్న ఆశాభావం జిల్లావాసుల్లో వ్యక్తమవుతోంది.

# కానిస్టేబుల్‌పై కత్తితో దాడి

- నిందితుడిపై కాల్పులు



**టి మీడియా , సెప్టెంబర్ 1 , కృష్ణా :** పోలీసులపై కత్తితో దాడి చేసిన నిందితుడిపై పోలీసులు కాల్పులు జరిపారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలం కోమటికుంటలాకుల డొంకరోడ్డులో ఈ ఘటన చోటు చేసుకుంది. నిందితుడు అవినాద్ కాళ్లపై కంకిపాడు సీఐ కాల్పులు జరిపినట్టు సమాచారం. సోమవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల సమీపంలోని దేవరపల్లి ప్రాంతంలో కానిస్టేబుల్ వెంకటేశ్వరరావుపై అవినాద్ అనే వ్యక్తి కత్తితో ఘాతుకానికి ఒడిగట్టాడు. తీవ్రంగా గాయపరిచిన అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ క్రమంలో నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

నిందితుడు అవినాద్ కృష్ణా జిల్లా కంకిపాడు మండలం కోమటికుంటలాకుల డొంకరోడ్డు పరిసరాల్లో సంచరిస్తున్నట్లు రాత్రి 11 గంటల సమయంలో పోలీసులకు సమాచారం అందింది. దీంతో కంకిపాడు, గన్నవరం సీఐలు తమ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాన్ని ముట్టడించారు. పోలీసులను గమనించిన నిందితుడు లొంగిపోవడానికి నిరాకరించాడు. పోలీసులపై కత్తి, రాళ్లతో దాడి పట్టుకునేందుకు వెళ్లిన పోలీసులపై అవినాద్ ఒక్కసారిగా కత్తితో దాడి చేసి, రాళ్లతో దాడికి దిగాడు. ఈ అకస్మాత్తు దాడిలో కానిస్టేబుల్ శ్రీనివాస్ ఛాతిపై తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో అప్రమత్తమైన కంకిపాడు సీఐ, నిందితుడు అవినాద్ కాళ్లపై కాల్పులు జరిపారు. కాల్పుల్లో గాయపడిన నిందితుడిని విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు.

కంకిపాడు కాల్పుల ఘటనపై ఉన్నతాధికారులు స్పందించారు. నిందితుడు అవినాద్‌ను అదుపులోకి తీసుకోవాలని వెళ్లినప్పుడు అతడు పోలీసులపై రాళ్లతో దాడి చేయడంతో తొలుత పోలీసులు గాలిలోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో కాళ్లపై షూట్ చేయడంతో బుల్లెట్ గాయంతో అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు వెల్లడించారు.

ఏజెన్సీ నుంచి గంజాయి అక్రమ రవాణా పోలీసులు విచారణలో నిందితుడిపై కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పెనమలూరు ప్రాంతానికి చెందిన అవినాద్ గంజాయి రవాణా చేసే ముఠాలో సభ్యుడని పోలీసులు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లి అక్కడి నుంచి పెద్ద ఎత్తున గంజాయి తెచ్చి, విక్రయిస్తున్నాడని ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు.

చెడు మార్గంలో వెళ్తే ఉక్కుపాదం మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నా, లేదా అనుమానాస్పదంగా సంచరిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసులను గాయపరిచి, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని బెదిరించాలని చూస్తే సహించే ప్రసక్తే లేదని, చెడు మార్గాల్లో వెళ్తుంటే ఊరుకోమని హెచ్చరించారు. యువత ఉపాధి లేక ఇబ్బంది పడుతుంటే తమ వద్దకు వస్తే పోలీసుల ఆధ్వర్యంలో ఉపాధిని కల్పిస్తామని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు భరోసా కల్పించాలి





⏭ వైద్యులు,సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి

⏭ డీఎంహెచ్ఓ రామారావు

**టీ మీడియా,సెప్టెంబర్01,సింగరేణి(కారేపల్లి):**
ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చే ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యం అందించడంతో పాటు,ప్రభుత్వ వైద్యంపై వారికి భరోసా కల్పించాల్సిన బాధ్యత వైద్యులు,సిబ్బందిపై ఉందని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) రామారావు అన్నారు.మండల కేంద్రమైన కారేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి,వైద్యులు,సిబ్బంది హాజరు,మందుల లభ్యత,రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యం కోసం వచ్చిన రోగులతో స్వయంగా మాట్లాడి వారికి అందుతున్న సేవలు,వైద్యుల అందుబాటు,ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగితో వైద్యులు,సిబ్బంది సానుభూతితో వ్యవహరించాలని సూచించారు.విధుల నిర్వహణలో సమయపాలన పాటిస్తూ రోగులకు అవసరమైన వైద్యాన్ని సకాలంలో అందించాలని ఆదేశించారు.గ్రామస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తలు కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ వారి సేవలను అభినందించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,వ్యాధుల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామాల్లో క్రమం తప్పకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అవసరమైన పరీక్షలు,వైద్య సేవలు అందించాలని తెలిపారు.ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య తెలంగాణ లక్ష్యం సాకారమవుతుందని పేర్కొన్నారు.అనంతరం కారేపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఎంహెచ్ఓ సందర్శించారు.విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించిన ఆయన నాణ్యత,పరిశుభ్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడవద్దని పాఠశాల సిబ్బందికి సూచించారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.ప్రభుత్వ వైద్యశాలల్లో విధుల పట్ల బాధ్యత,సమయపాలన,రోగుల పట్ల సానుభూతి అత్యంత ముఖ్యమని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు.ప్రజలకు నమ్మకమైన,నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు,సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సురేష్‌తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై కేసు ఎత్తివేయాలి




**టీ మీడియా,సెప్టెంబర్01,సింగరేణి(కారేపల్లి):**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై నమోదైన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కారేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన ధర్నాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయించిందని ఆరోపించారు.ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ ముగిసిన అనంతరం కొందరు 'శుద్ధీకరణ' కార్యక్రమం నిర్వహించారని,ఆ ఘటనను రాహుల్ గాంధీ ప్రశ్నించినందుకే ఆయనపై కేసు నమోదు చేశారని నేతలు పేర్కొన్నారు.సామాజిక న్యాయం,రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.హల్ద్వానీ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి,దానిని ప్రశ్నించిన రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయడం రాజకీయ కక్ష సాధింపేనని ఆరోపించారు.రాహుల్ గాంధీపై నమోదైన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,అడ్డగోడ ఐలయ్య,పెద్దబోయిన ఉమాశంకర్,సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,అడప పుల్లారావు,బోళ్ల రమేష్,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్,సర్పంచ్‌లు బానోత్ హీరాలాల్, బానోత్ రాందాస్,నాయకులు కడియాల సుధాకర్,అనీఫ్, తాజుద్దీన్,ఆదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# శిరీష హత్యనిందితులను కఠినంగా శిక్షించాలి




**టీ.మీడియా,సెప్టెంబర్1,చింతూరు:**
పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో ఆదివాసి గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాలు హైదరాబాదులోని తుక్కుగూడ కార్పొరేట్ ఆసుపత్రిలో ఏఎన్ఎం గా విధులు నిర్వహించి రెస్ట్ తీసుకుంటున్న ఆదివాసి మహిళ శిరీష హత్య అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివాసి జేఏసీ ఆదివాసీ గిరిజన సంఘం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. చింతూరు కేంద్రంలో ఆదివాసి జేఏసీ గిరిజన సంఘం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కేంద్రం హైదరాబాద్లో మహిళలకు రక్షణ కరువైందని మారుమూల ప్రాంతాల నుండి ఉపాధి కొరకు కుటుంబ పోసన కోసమై నగరానికి వెళ్తే పని ప్రదేశంలో వేధింపులు మరియు హత్యలు హత్యాచారాలు జరగడం చాలా దుర్మార్గం అని శిరీష పై అత్యాచార ఘటనపై నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని మరియు మహిళలపై జరిగే ఘటనలపై శిక్షలు కఠిన తరం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలోఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్, ఆదివాసీ జేఏసీ నాయకులు జల్లి నరేష్, ఉద్యోగ సంఘాల నాయకులు పండా కృష్ణయ్య, తిమ్మ సాయి,తొడం దేశయ్య,మడివి రాధా,బొగ్గా ముత్తయ్య మొట్టుమ్ రాజయ్య, పొడియం రామకృష్ణ, మడివి రాజు, కారం. సాయి మడకం రమేష్ బంధం రాములమ్మ కాకా, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్‌పై మోటివేషనల్ సెషన్



**టి మీడియా , సెప్టెంబర్ 1 , కూసుమంచి:**
మండలంలోని జీళ్ళచెరువు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ భాష ప్రాధాన్యతపై మంగళవారం ప్రత్యేక మోటివేషనల్ సెషన్ నిర్వహించారు. ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ రుద్ర విద్యార్థులతో ఇంటరాక్టివ్‌గా మాట్లాడుతూ, ఇంగ్లీష్ మాట్లాడేందుకు ఉన్న భయాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో సంభాషించే విధానాలను వివరించారు. రోజువారీ జీవితంలో ఉపయోగించే సులభమైన ఇంగ్లీష్ పదాలు, వాక్యాలు, సంభాషణలను విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించారు.తప్పులు చేయడానికి భయపడకుండా ప్రతిరోజూ కొద్దిసేపు ఇంగ్లీష్ మాట్లాడే సాధన చేయాలని రుద్ర సూచించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు ప్రశ్నలు అడిగి, సెషన్‌ను ఆసక్తిగా వీక్షించారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్–3 ఆధ్వర్యంలో, శిక్షణ పొందిన ఇంపాక్ట్ ట్రైనర్ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మోటివేషన్, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు తుమ్మ శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంగ్లీష్‌పై అవగాహన కల్పిస్తూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చిన రుద్రను నిర్వాహకులు అభినందించారు.

# ఏఎంఆర్ కంపెనీ ప్రాణాలతో చెలగాటం



⏭ భారీ వాహనాలతో ప్రధాన రహదారి ఛిద్రం

**టి మీడియా , సెప్టెంబర్ 1 , మంథని:**
పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలను కలుపుతూ మల్హర్ మండలం తాడిచర్ల లోని ఏఎంఆర్ కంపెనీకి సంబంధించిన భారీ వాహనాల రాకపోకలతో తాటిచర్ల నుంచి ఖమ్మంపల్లి, కొయ్యూరు కు పెద్దతుండ్ల, చిన్నతుండ్ల కు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ఛిద్రమైంది. అడుగడుగునా భారీ గుంతలు ఏర్పడి రహదారి ప్రమాదకరంగా మారినా, వాటిని పూడ్చడంలో కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని గ్రామస్తులు, ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వందలాది భారీ వాహనాలు ఈ రహదారి గుండా ప్రయాణిస్తూ రోడ్డును పూర్తిగా ధ్వంసం చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే కార్లు, ద్విచక్ర వాహనాలు సైతం సజావుగా వెళ్లలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భూపాలపల్లి–-మంథని మార్గానికి కీలకంగా ఉన్న ఈ రహదారిపై గోదావరిఖని కోల్‌బెల్ట్ ప్రాంతం నుంచి పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, తాటిచెర్ల వైపు వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. రద్దీ పెరిగినా, రోడ్డు మరమ్మతులు చేపట్టకుండా ఏఎంఆర్ కంపెనీ యాజమాన్యం చూస్తూ ఊరుకోవడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.రోడ్డును ధ్వంసం చేసిన వాహనాలు కంపెనీవే.. కానీ గుంతలు పూడ్చే బాధ్యత మాత్రం మాదికాదన్నట్లుగా యాజమాన్యం వ్యవహరిస్తోందని గ్రామస్తులు మండిపడ్డారు. ఇప్పటికైనా స్పందించి తక్షణమే గుంతలను పూడ్చి రహదారికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఎంఆర్ కంపెనీకి వ్యతిరేకంగా గ్రామస్తులు, ప్రయాణికులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# ఆబ్కారీ శాఖ వన మహోత్సవం




⏭ ఈత మొక్కలు నాటిన అధికారులు

**టి మీడియా , సెప్టెంబర్ 1 , దమ్మపేట:**
మండల కేంద్రంలోని కోమాళ్ల చెరువు కట్టపై ఎక్సైజ్ శాఖఆధ్వర్యంలో మంగళవారం మొక్కలను నాటిన దమ్మపేట గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ కూలీలు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖఇన్స్పెక్టర్ హలవత్ బిచా నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక గీత కార్మికుల జీవనోపాధిని పెంపొందించే ఉద్దేశ్యంతో ప్రతీ సంవత్సరం తాటి, ఈత, ఖర్జూరం మొక్కలను వర్షకాలంలో నాటే కార్యక్రమం చేపడుతామని తెలియజేశారు.సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు మాట్లాడుతూ గీత కార్మికుల జీవన వృత్తి అయిన కల్లు తీసే చెట్లను పెంచి భవిష్యత్తులో గౌడ కుల వృత్తి నమ్ముకున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా చెరువు కట్టలపై ఈత, తాటి చెట్ల వేళ్లు బలంగా పాతుకు పోవడం వలన చెరువు కట్టలు కోతకు గురికాకుండా బలంగా ఉంటాయి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా పచ్చదనాన్ని పెంచే మొక్కలను సంరక్షించడం మన పర్యావరణానికి, మన మనుగడకు ఎంతో అవసరం అన్నారు.గ్రామస్తులు చిన్నశెట్టి యుగంధర్ మాట్లాడుతూ... మొక్కలను నాటడం తో పాటు వాటిని సక్రమంగా సంరక్షించి, పెద్దవిగా పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలి అన్నారు, చెరువు కట్ట పై మొక్కలు పెరగడానికి పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలి అని పంచాయతీ సిబ్బందికి, అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, ఆబ్కారీ సిబ్బంది రాణా తదితరులు పాల్గొన్నారు.

# మార్చి నాటికి ఆర్అండ్‌బీ పనులు పూర్తి

⏭ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**టి మీడియా , సెప్టెంబర్ 1 , పెద్దపల్లి:**
జిల్లాలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి వచ్చే మార్చి నెలలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅధికారులను ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని స్పష్టం చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆర్అండ్‌బీ శాఖపనుల పురోగతిపై ఏఈలు, డీఈలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో జరుగుతున్న రహదారులు, భవనాలు, ఇతర అభివృద్ధి పనుల పురోగతిని మండలాల వారీగా సమీక్షించారు. ప్రారంభం కాని పనులను వెంటనే చేపట్టాలని, వివిధ దశల్లో ఉన్న పనులను వేగవంతం చేయాలని,పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్సూచించారు.కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి అయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.రహదారులు, భవన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని,ప్రతి మండలానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ.. పనుల పురోగతి, నాణ్యతపై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని శ్రీహర్ష ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఈఈ భావ్‌సింగ్, ఏఈలు, డీఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఎస్సై, కానిస్టేబుల్స్ ఫ్రీ కోచింగ్ క్యాంప్

**● 3న ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి**

**టీ.మీడియా,సెప్టెంబర్1, ఖమ్మం:**
నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ పొంగులేటి స్వరాజ్యం– రాఘవరెడ్డి (పీఎస్ఆర్) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరో ఉచిత కోచింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. రైట్ ఛాయిస్ ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత కోచింగ్ క్యాంప్‌ను ఈనెల 3వ తేదీన (గురువారం) ఉదయం 9 గంటలకు ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రామకృష్ణ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభించనున్నారు. ఈమేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్ల( ఇంటర్, డిగ్రీ)తో పాటు, ఆధార్, ఓటర్ గుర్తింపు కార్డు జిరాక్స్ లు అలాగే రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8985095599 నంబర్ లో సంప్రదించాలని కోరారు.ఱ ఈనెల 9 లేదా పదో తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిరుద్యోగ అభ్యర్థుల కోసం కొత్తగూడెంలో ఫ్రీ కోచింగ్ క్యాంప్ ప్రారంభమవుతుందని వెల్లడించారు.
నిరుద్యోగ అభ్యర్థులకు ఇదొక సువర్ణావకాశం రాష్ట్ర స్థాయి ఫ్యాకల్టీతో బోధన, రోజువారీ ఓఎంఆర్ ఆధారిత పరీక్షలు, వారానికోసారి గ్రాండ్ టెస్టులు నిర్వహించడంతో పాటు ప్రామాణిక పుస్తకాలను ఉచితంగా అందిస్తారని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పేద, మధ్యతరగతి నిరుద్యోగ అభ్యర్థులకు ఈ ఉచిత శిక్షణ శిబిరాలు సువర్ణావకాశంగా మారతాయని, అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏఎస్ఐ వెంకటేశ్వర్లుకు ఘన వీడ్కోలు



**● డిఎస్పి వెంకన్న బాబు ఆధ్వర్యంలో సన్మానం**

**టీ.మీడియా,సెప్టెంబర్1, ఆళ్ళపల్లి :**
ఆళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఐదేళ్ల పాటు ఏఎస్ఐగా సేవలందించి పదవీ విరమణ పొందిన సీహెచ్ వెంకటేశ్వర్లును ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు, పోలీస్ సిబ్బంది, వ్యాపారులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. నేర నియంత్రణలో ఆయన కీలక పాత్ర పోషించడంతో పాటు అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించారని కొనియాడారు. వీడ్కోలు కార్యక్రమంలో ఎస్సై సోమేశ్వరరావు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో మోసం

**● ఒకరితో వివాహం, ఆరుగురితో సహజీవనం**

**టి మీడియా , సెప్టెంబర్ 1 , కాకినాడ :**
ఆ యువతి చదువుకునే రోజుల్లో వేరే మతం వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమగా మారింది. మతాలు వేరైనా, పెద్దలు ఒప్పుకోకున్నా వారిని ఎదురించి మూడుముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. ఆ తర్వాత అతడు తన నిజస్వరూపాన్ని బయటపెట్టాడు. వేధింపులకు గురి చేస్తూ బలవంతంగా ఆమెను తమ మతంలోకి మార్చాడు. అయితే ఇక్కడే ఊహించని ట్విస్ట్ చోటు చేసుకుంది.తనకు తెలియకుండా మరో అయిదారుగురు మహిళలను కూడా ప్రేమ పేరుతో ట్రాప్ చేసి సహజీవనం చేస్తున్నాడని బాధితురాలి ఆరోపించింది. ఇదేంటని ప్రశ్నించినందుకు తనపై దాడికి పాల్పడ్డాడని వాపోయింది. తనకు న్యాయం చేసి అతడ్ని శిక్షించాలని పోలీసులను ఆశ్రయించింది. ఈ ఘటన కాకినాడలో చోటు చేసుకుంది.జగన్నాథపురానికి చెందిన గౌస్ మొహిద్దీన్ తనను పెళ్లి చేసుకుని వేధింపులకు గురి చేశాడని అతని భార్య ఉమల్ ఖైర్ అలియాస్ బాలరమ్య ఆరోపించారు. అంతేకాక మరో అయిదుగురు హిందూ మహిళలను ఉచ్చులోకి లాగి సహజీవనం చేస్తూ మతమార్పిడికి పాల్పడ్డాడని ఆరోపణలు చేసింది. ఈ మేరకు సోమవారం బీజేపీ జిల్లా మాజీ



అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్‌తో కలిసి కాకినాడ ఎస్పీ బిందుమాధవ్‌కు ఫిర్యాదు చేశారు. మొహిద్దీన్ నుంచి రక్షణ కల్పించాలని, కఠినంగా శిక్షించాలని కోరారు.ఇందుకు సంబంధించిన వివరాలను బాలరమ్య మీడియాకు వెల్లడించారు. 'నా పేరు శిరివూరి బాలరమ్య. జగన్నాథపురంలో డిగ్రీ చదివేటప్పుడు మొహిద్దీన్‌తో పరిచయం ఏర్పడింది. తల్లిదండ్రుల ఇష్టానికి వ్యతిరేకంగా మటన్ దుకాణం నడిపే మొహిద్దీన్‌ను ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాను. రెండు నెలలకే అతని వేధింపులు మొదలయ్యాయి. నన్ను బలవంతంగా మాతమార్పిడి చేయించి షేక్ ఉమల్ ఖైర్‌గా నా పేరు మార్చాడు. కుమార్తె పుట్టిన తర్వాత నన్ను తీవ్రంగా హింసించడంతో స్థానిక పెద్దలకు చెప్పినా అతనిలో మార్పులేదు. నేను చూస్తుండగానే అయిదారుగురు మహిళలతో సహజీవనం చేశాడు.అడిగితే ఏడుగురిని చేసుకున్నా అడిగేవారు లేరని, దిక్కున్నచోట చెప్పుకోమని తీవ్రంగా కొట్టాడు. అతడి నుంచి ఓసారి తప్పించుకున్నాను. అయినా వెతుక్కుంటూ వచ్చి కత్తులు దూశాడు. ఇతనికి భయపడి దూరంగా ఉంటున్న మా తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ రెండో అమ్మాయినీ వేధిస్తానని బెదిరింపులకు దిగాడు. అతనితో సన్నిహితంగా తిరిగిన ఓ యువతిని కత్తితో గాయపర్చడంతో గతంలో 20 రోజులు రిమాండ్‌లో పెట్టి రౌడీషీట్ తెరిచారు. ఇటీవల మరో ఎస్సీ యువతిని వేధించగా ఆమె ఫిర్యాదుతో ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నాడు. దీంతో ధైర్యం చేసి ఫిర్యాదు చేయడానికి వచ్చాను' అంటూ బాలరమ్య ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు ఎస్పీ కార్యాలయం ఎదుటే తన తల్లితో నుదుటిపై బొట్టు పెట్టించుకుని తాను తిరిగి హిందూ మతంలోకి వచ్చినట్లు బాలరమ్య ప్రకటించారు. లవ్ జిహాద్‌ను తలపించేలా జరుగుతున్న బలవంతపు మతమార్పిడిలపై లోతైన దర్యాప్తు చేయాలని బీజేపీ నేత రామ్‌కుమార్ పోలీసులను కోరారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు

**● హైకోర్టులో బిగ్ రిలీఫ్**

**టి మీడియా , సెప్టెంబర్ 1 , హైదరాబాద్ బ్యూరో :**
హైడ్రా కమిషనర్ రంగనాథ్?కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయనను హైడ్రా కమిషనర్ స్థానం నుంచి తప్పించాలంటూ సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను డివిజన్ బెంచ్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. శాంతా శ్రీరామ్ కన్?స్ట్రక్షన్ కంపెనీకి చెందిన భూమిలో హైడ్రా జోక్యం చేసుకోవద్దని ఆదేశిస్తూ తదుపరి విచారణను హైకోర్టు నవంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది. శాంతాశ్రీరామ్ కన్?స్ట్రక్షన్ కంపెనీ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్?పై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ రంగనాథ్?ను హైడ్రా కమిషనర్ స్థానం నుంచి తప్పించి ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని సీఎస్?కు సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ రంగనాథ్ అప్పీలు దాఖలు చేశారు.
హైడ్రా నిబంధనల మేరకే నడుచుకుంటోంది రంగనాథ్ తరపున హిమాచల్?ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు. హైడ్రా నిబంధనల మేరకే నడుచుకుందని వాదించారు. కోర్టు ధిక్కరణ పిటిషన్?పై విచారణ నిర్వహించి స్వల్ప వ్యవధిలోనే సింగిల్ బెంచ్ ఇలాంటి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్



కంపెనీ అనుభవిస్తున్న భూమి విషయంలో వివాదం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కాపాడటానికే హైడ్రా ఏర్పాటైందని, అతి పురాతనమైన, చారిత్రక నేపథ్యం ఉన్న కొండ రాళ్లను తొలగిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు అక్కడికి వెళ్లారన్నారు. ఈ భూమికి సంబంధించి ప్రస్తుతం సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశామని రంగనాథ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ భూమి వద్దకు వెళితే అరెస్ట్ చేయాలంటూ ఆర్మీ బ్రిగేడియర్?కు లేఖ రాయాలని రిజిస్ట్రీ జనరల్?ను సింగిల్ బెంచ్ ఆదేశించారని, ఈ ఉత్తర్వులు అసంబద్ధంగా ఉన్నాయని కోర్టులో వాదనలు వినిపించారు.

## మమతా బెనర్జీ మేనకోడలు ఆత్మహత్య

**టి మీడియా , సెప్టెంబర్ 1 , ఢిల్లీ బ్యూరో :**
పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనకోడలు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. బాధితురాలు పేరు బ్రిస్టీ ముఖర్జీ. ఆమె వయసు 28 ఏళ్లు. బీర్‌భమ్‌లోని రాంపూర్‌హట్‌లో ఆమె బలవన్మరణానికి పాల్పడింది. టీచర్ ఉద్యోగం కోల్పోవడంతో బ్రిస్టీ మానసిక సమస్యతో బాధపడుతున్నది. 2023 మార్చిలో బోల్‌పుర్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో నాన్ టీచింగ్ సిబ్బందిలో ఆమె చేరింది. కానీ టీచర్ రిక్రూట్మెంట్‌లో అక్రమాలు జరిగినట్లు రుజువు కావడంతో సుమారు 26 వేల మంది టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగులను



ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. అభ్యర్థుల నుంచి డబ్బు తీసుకుని ఫేవర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. టీచర్ల నియామకాన్ని కోల్‌కతా హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు కొట్టివేసింది. కుసుంబ గ్రామానికి చెందిన బ్రిస్టీ ముఖర్జీ తండ్రి నిహార్ ముఖర్జీ. ఆయన మమతా బెనర్జీకి సోదరుడు అవుతాడు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో ఆయన నేతగా ఉన్నారు. అయితే టీచర్ల రిక్రూట్మెంట్‌పై కోర్టు తీర్పు తర్వాత బ్రిస్టీ తీవ్ర క్షోభకు గురైనట్లు తెలుస్తోంది. ఎంపికైన అభ్యర్థుల జాబితాలో ఆమె 608వ స్థానంలో ఉన్నది.

## ఆర్టీసీలో 1,500 కండక్టర్ పోస్టులు భర్తీ




**● మంత్రి పొన్నం ప్రభాకర్**

**టి మీడియా , సెప్టెంబర్ 1 , హైదరాబాద్ బ్యూరో :**
టీజీఎస్ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీలో 1,500 కండక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని, దాదాపు 4 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కూడా చివరిదశలో ఉందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేందుకు పెద్దపీట వేసిందని ఆదిశగా రవాణా సంస్థలో మరిన్ని మార్పులు తెస్తున్నామన్నారు. త్వరలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నమని వివరించారు. నిత్యం 65 లక్షల మందికిపైగా ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.
ఇందిరమ్మ ఇళ్లకు ఆర్టీసీ స్థలాలు ఆర్టీసీ స్థలాలు ప్రభుత్వానికి ఇస్తే తప్పేంటని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ప్రభుత్వం, ఆర్టీసీ ఒక్కటనని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆర్టీసీకి ఎన్నో వందల ఎకరాలు ఇచ్చిందని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్లకు ఆర్టీసీ స్థలాలు తప్పకుండా ఇస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఆర్డినరీ బస్సులు తగ్గలేదని, వెయ్యి రోజుల పాలనలో రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని అన్నారు. హైదరాబాద్‌లో మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కనున్నాయని వెల్లడించారు.

## డబ్బులిస్తే గంటలోపే దర్శనం కంప్లీట్



**● యాదగిరీశుడి సన్నిధిలో దళారుల దందా!**

**టి మీడియా , సెప్టెంబర్ 1 , హైదరాబాద్ బ్యూరో :**
'హలో అన్నా మేము గుట్టకు వస్తున్నాం. స్వామివారి దర్శనం, భోజనం, వసతి ఏర్పాట్లు మీరే చూసుకోవాలి'. 'ఓ తప్పకుండా అన్నా ఇంతకీ ఎంతమంది వస్తున్నారు? కారు నంబర్, భోజన వివరాలు పంపండి. అన్నీ నేనే చూసుకుంటాను. 10 మందికి ప్రత్యేక దర్శనం కోసమైతే ఫోన్?పే ద్వారా రూ.2 వేలు పంపించండన్నా'. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని సందర్శించే ఓ భక్తుడికి, ఒక దళారి మధ్య జరిగిన సంభాషణ ఇది. ఆలయ ప్రాంగణంలో గుట్టుగా సాగుతున్న దళారుల దందాకు ఇది ఒక ఉదాహరణ.
ఈ మధ్యవర్తులు టోల్ ఫీజు చెల్లించకుండానే కారును కొండపైకి తీసుకెళ్లడం, నేరుగా స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేయడం, వేద ఆశీర్వచనం ఇప్పించడం, వీలైతే స్వామివారి అన్నప్రసాదాన్ని సమకూర్చడం వంటి పనులు చేస్తారు. వీరు ఎక్కడా టిక్కెట్లు కొనుగోలు చేయరు. వాటికి బదులుగా ఇలా నిర్దిష్ట ప్యాకేజీలను నిర్ణయించి కార్యకలాపాలు సాగిస్తూ జేబులు నింపుకుంటున్నారు.
భక్తులను బట్టి ప్యాకేజీలు
ఇటీవల హైదరాబాద్‌కు చెందిన 11 మంది సభ్యుల కుటుంబం యాదగిరి సన్నిధిని సందర్శించేందుకు వచ్చారు. కొండ కింద ఉన్న ఓ ప్రైవేట్ లాడ్జిలో బస చేసి, తెల్లవారుజామున స్వామివారిని దర్శించుకోవాలని సంకల్పించారు. లాడ్జి సిబ్బందిని సంప్రదించగా వారు ఓ వ్యక్తిని పిలిపించి ఆ కుటుంబానికి పరిచయం చేశారు. ఆ కుటుంబం సదరు వ్యక్తితో కలిసి కొండపైకి వెళ్లి, గంటలోపే దర్శనం పూర్తి చేసుకొని తిరిగి వచ్చారు. ఇందుకుగానూ ఆ మధ్యవర్తికి రూ.1,500 చెల్లించారు.
డబ్బు చెల్లిస్తే నేరుగా స్వామివారి చెంతకే రియల్ ఎస్టేట్ బ్రోకర్లు, స్థానిక చోటామోటా లీడర్లు భక్తులతో ప్యాకేజీల డీల్ చేసుకుంటున్నారు. పలువురు దళారులు ఆలయ అధికారులనే మచ్చిక చేసుకొని ఈ దందాను నెరుపుతున్నారు. కొండ కింద ఉన్న ప్రైవేట్ లాడ్జీలు, యాత్రికుల వసతి గృహాలు(సత్రాలు), ఆలయ కాటేజీల పరిసరాల్లో తిరిగే బ్రోకర్లు, పూజకు నేరుగా ఏర్పాట్లు చేస్తామని గుట్టుగా చక్కర్లు కొడుతూ ఆఫర్లు ఇస్తున్నారు. ప్రధానంగా కుటుంబాలతో వచ్చే భక్తులను సంప్రదించి సేవలకు ప్యాకేజీలు మాట్లాడుకుంటారు.
శ్రావణంలో దళారుల పంట పండుతోంది యాత్రికులను కొండపైకి పంపడానికి ఒక బ్యాచ్?? బాధ్యత వహిస్తుంది. అక్కడికి చేరుకున్నాక స్వామివారిని దర్శించుకోవడానకి కావాల్సిన ఏర్పాట్ల కోసం మరో టీమ్? పనిచేస్తుంది. ఇలా దళారులు కుమ్మక్కై సమన్వయంతో నిరంతరాయంగా గొలుసుకట్టు వ్యవస్థను కొనసాగిస్తున్నారు. భక్తులను దర్శనం కోసం పంపించే వ్యవస్థను పటిష్ఠంగా లేకపోవడం వల్ల ఆలయ ఆదాయానికి ప్రతిరోజూ గండి పడుతూనే ఉంది. పవిత్రమైన శ్రావణ మాసంలో దళారులకు మూడు పువ్వులు ఆరుకాయలుగా దందా సాగుతోంది.

## 22 మంది ప్రాణాల్ని కాపాడిన టీ బ్రేక్

**● కొట్టుకుపోకుండా ఆపింది ఆ 10 నిమిషాలే!**

**టి మీడియా , సెప్టెంబర్ 1 , ఢిల్లీ బ్యూరో :**
ఒక కప్పు టీ కోసం తీసుకున్న 10 నిమిషాల విరామం– 22 మంది ప్రాణాల్ని కాపాడింది. కైలాస– మానస సరోవర్ యాత్ర కోసం నేపాల్ మీదుగా టిబెట్‌కు వెళ్తున్న బెంగాల్‌లోని బర్ధమాన్‌కు చెందిన యాత్రికులు నేపాల్‌లో సంభవించిన భారీ ఫ్లాష్ ఫ్లడ్ నుంచి త్రుటిలో బయటపడ్డారు. తాము టీ కోసం ఆగకపోయి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకోవడానికి భయంగా ఉందని వారు చెబుతున్నారు. బర్ధమాన్‌కు చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ కళ్యాణ్ తా, వ్యాపారి బిప్లవ్ హజ్రా సహా 22 మంది బృందంగా కైలాస– మానస సరోవర్ యాత్రకు బయలుదేరారు. ఆగస్ట్ 22న వారు కాఠ్‌మాండూకు చేరుకున్నారు. చైనా వీసాల కోసం ఎదురుచూస్తూ 2 రోజులు గడిచాయి. చివరికి ఆగస్ట్ 25 రాత్రి సుమారు 8.30 గంటలకు వీసాలు వచ్చాయి. వీసాలు వచ్చిన వెంటనే బయలుదేరాలని సూచించడంతో ఆగస్ట్ 26న ఉదయం 6.30 గంటలకు కాఠ్‌మాండూ నుంచి చైనా సరిహద్దు దిశగా ప్రయాణం ప్రారంభించారు.
సుమారు రెండున్నర గంటలు ప్రయాణించిన తర్వాత వాహనం ఒక ప్రాంతంలో ఆగింది. అందరూ కాసేపు విశ్రాంతి తీసుకొని టీ తాగారు. ఈ చిన్న విరామమే వారి జీవితాల్ని మార్చింది. టీ తాగిన తర్వాత తిరిగి వాహనంలోకి ఎక్కేందుకు సిద్ధమవుతున్న సమయంలోనే స్థానిక పోలీసులు వారిని అక్కడి నుంచి త్వరగా వెళ్లిపోవాలని హెచ్చరించారు. అప్పటికి యాత్రికులకు వరద పరిస్థితి తీవ్రత గురించి తెలియదు. అంతలోనే కొండల వైపు నుంచి భయంకరమైన శబ్దం వినిపించింది. పైకి చూసిన వారికి తెల్లటి మేఘంలా ఏదో కొండ దిగువకు వేగంగా దూసుకొస్తున్నట్లు కనిపించింది. అయితే అది మేఘం కాదు. నీరు, మట్టి, ఇసుక, భారీ బండరాళ్లతో కూడిన ఫ్లాష్ ఫ్లడ్.
కళ్యాణ్ తా చెప్పిన వివరాల ప్రకారం– పోలీసులు చేతుల్లో కర్రలతో పరిగెత్తుతూ– 'పరిగెత్తండి.. ఇక్కడి నుంచి వెళ్లిపోండి.' అంటూ వారిని హెచ్చరించారు.